క్లుప్తంగా

వైభవంగా లక్ష కుంకుమార్చన



కుంకుమార్చన చేస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్ : నగరంలోని ఉమారుద్ర కోటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం లలిత మండలి సమక్షంలో వైభవంగా లక్ష కుంకుమార్చన నిర్వహించారు. గన్నవరపు కృష్ణారావు, రాజేశ్వరమ్మ దంపతులు, ఆలయ అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తిశర్మ, చంద్రశేఖర శర్మల ఆధ్వర్యంలో 300 మంది మహిళలు కుంకుమార్చనలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి, ట్రస్టు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తున్న సీఐ రామచంద్రరావు

రణస్థలం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా అంతర్ చెక్ పోస్టు పైడిభీమవరం వద్ద జె.ఆర్.పురం సీఐ జి.రామచంద్రరావు విస్తృత తనిఖీలు చేపట్టారు. విజయనగరం జిల్లా నుంచి శ్రీకాకుళంలోనికి ప్రవేశించే ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జిల్లాలోకి అనుమతిస్తున్నారు. సరైన పత్రాలు లేకుండా వస్తువులు, మద్యం వంటివి అక్రమ రవాణా చేయరాదని వాహనదారులకు చెప్పారు. తనిఖీల్లో జె.ఆర్.పురం ఎస్సై కె.గోవిందరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అసిరితల్లికి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని పూడివలసలో అసిరితల్లి అమ్మవారికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లోఈ వైఎస్సార్ సీపీ విజయకేతనం ఎగురవేసి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయాలని కోరుకున్నారు.

ఆదిత్యుని సన్నిధిలో ఏడీసీ



చంద్రకుమార్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఈవో

అరసవల్లి: ప్రసిద్ధ క్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామిని రాష్ట్ర దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్ (ఏడీసీ) టి.చంద్రకుమార్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఎస్.చంద్రకుమార్, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మలు గౌరవంగా స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. ఆలయంలో పూజావిధానంతో పాటు పరిశుభ్రత బాగున్నాయని ఏడీసీ ప్రశంసించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా దత్త హోమం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నాగావళి నదీతీరంలో దత్త క్షేత్రంలో నవకోటి దత్త హోమంలో అంతర్భాగంగా లోక కళ్యాణార్థం ఆదివారం దత్త హోమం ప్రారంభమైంది. రెండు రోజులపాటు నిర్వహించే ఈ హోమంలో ట్రస్టీ గోవిందరావు, జయలక్ష్మి, మాతృమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.25 వేలు వితరణ



కమిటీ సభ్యులకు నగదు అందిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: లావేరు మండలం చల్లయ్యమ్మ అగ్రహారం (కొత్తపేట)లో నిర్మించిన అభయాంజనేయ స్వామి దేవాలయానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ రూ.25 వేలు విరాళం ప్రకటించారు. ఈ నగదును వైఎస్సార్‌సీపీ నాయకులు బాలి శ్రీనివాసనాయుడు, పెయ్యిల లక్ష్మణరావు, వడ్డి సూర్యకుమార్ ఆదివారం ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో కొత్తపేట వార్డు మెంబర్ ముల్లు చంద్రరావు, గ్రామపెద్దలు ముల్లు సత్యం, ప్రగడ గోపి, ప్రగడ రమణమూర్తి, ప్రగడ పెద్ద సత్యం పాల్గొన్నారు.

మేలు చేసిన వారికి మద్దతివ్వండి

- వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి
- ఆత్మీయ సమావేశంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు



మంత్రి ధర్మాన ప్రసాదరావును సత్కరిస్తున్న నాగభూషణరావు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): గత పాలకులు అభివృద్ధి అంతా ఒకేచోట కేంద్రీకృతం చేయడం వల్లే తెలంగాణ ఉద్యమానికి కారణమై రాష్ట్ర విభజన జరిగిందని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం శాంతినగర్‌కాలనీలో 46వ డివిజన్ ఇన్‌చార్జి ఆలుగుబెల్లి నాగభూషణరావు స్వగృహంలో ఆదివారం జరిగిన జన్మదిన వేడుకలకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి అంటే చంద్రబాబుకు నచ్చదన్నారు. వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చాక విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తామన్నారు. చంద్రబాబునాయుడు రియల్ వ్యాపారం చేసుకోవడానికే అమరావతి రాజధానికి ఆసక్తి చూపుతున్నారని దుయ్యబట్టారు. అక్కడే రాజధాని ఏర్పాటు చేస్తే మరో 70 ఏళ్ల వెనక్కి వెళ్లిపోవాల్సి వస్తుందన్నారు. నిపుణుల కమిటీ సిఫారసులను తుంగలో తొక్కి చీకటి జీవోలతో అమరావతిని సింగపూర్ కంపెనీలకు కారుచౌకగా భూములు అప్పగించారని ధ్వజమెత్తారు. విశాల భావజాలంతో ఉన్న వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. వ్యవస్థలను తాకట్టుపెట్టే నాయకుడు చంద్రబాబు అని దుయ్యబట్టారు. మేలుచేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. వైఎస్సార్ సీపీ తరపున ఎంపీగా పేరాడ తిలక్‌ను, ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ అరవింద్. నిక్కు అప్పన్న, వావిలాపల్లి జగన్నాథంనాయుడు, పందిరి అప్పారావు, తవిటినాయుడు, నెహ్రూనగర్ యువకులు టంకాల సాగర్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. వీరితో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, ఎం.వి.స్వరూప్, సాధు వైకుంఠరావు, శిమ్మ రాజశేఖర్, గులోనా, చల్ల శ్రీను, ఆబోతుల రామ్మోహన్ తదితరులు హాజరయ్యారు.

సంక్షేమాభివృద్ధికి పట్టం కట్టండి



బెజ్జిపురంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి గొర్లె పరిమళ

ఎచ్చెర్ల: సంక్షేమం, అభివృద్ధి చేసిన వైఎస్సార్ సీపీ అభ్యర్థులకే రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సతీమణి పరిమళ, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సతీమణి శ్రీదేవి కోరారు. ఆదివారం లావేరు మండలం బెజ్జిపురంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటా ప్రచారం చేపట్టి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బూరాడ చిన్నారావు, వైస్ ఎంపీపీలు లుకలాపు శ్రీను, అలుపన రమణమ్మ, మహిళా అధ్యక్షులు మహంతి విజయలక్ష్మీ, ఎంఎంఎస్ అధ్యక్షురాలు కొమ్ము కళావతి, నాయుకులు దన్నాన అప్పలనాయుడు, ఇజ్జాడ వెంకటరమణ, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

27న పౌరాణిక నాటక ప్రదర్శనలు

శ్రీకాకుళం కల్చరల్: ప్రముఖ హార్మోనియం వాయిద్య కళాకారుడు, విశ్రాంత ఇంజినీర్ బి.ఎ. మోహనరావు 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితుల సౌజన్యంతో ఈ నెల 27న ఆధ్యాత్మిక ప్రవచనాలు, పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు మహాలక్ష్మి ఆధ్యాత్మిక సామాజిక సేవా ట్రస్ట్ నిర్వాహకులు ధర్మపురి గౌరీశంకర్‌శాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళంలోని బాపూజీ కళా మందిరంలో గయోపాఖ్యానం(యుద్ధసీను), కురుక్షేత్రం(సంధి సీను), సత్యహరిశ్చంద్ర(అరణ్య సీను) ప్రదర్శనలు ఉంటాయని, అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం



గుడ్డ సంచులను పంపిణీ చేస్తున్న కన్వీనర్ హరిబాబు

రణస్థలం: నిత్య జీవితంలో విచక్షణా రహితంగా వాడి పారేస్తున్న పాలిథిన్ సంచులు, ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కరగడానికి సుమారు ఐదు వందల ఏళ్లు పడుతుందని హరిత సమగ్ర గ్రామీణాభివృద్ధి సంస్థ కన్వీనర్ ఆర్.హరిబాబు అన్నారు. ఆదివారం ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా రణస్థలంలో పర్యావరణ హితమైన గుడ్డ సంచులు వాడాలని అవగాహన కల్పిస్తూ ఒక్కొక్కటీ రూ.40 విలువైన 100 గుడ్డ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. గుడ్డ సంచులు కావల్సిన వారు 88853 28194 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో హరిత సొసైటీ వైస్ ప్రెసిడెంట్ చల్లా త్రినాథ్, కోశాధికారి సాడి రమణ, సభ్యులు ఎం.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



మర్రివలస ఎస్టీ కూడలి వద్ద చలివేంద్రం

జి.సిగడాం: మండలంలోని మర్రివలస ఎస్టీ కూడలి వద్ద ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల దాహం తీర్చేందుకు దీనిని ఏర్పాటు చేసినట్లు స్థానిక నాయకులు విక్రం కాశీవిశ్వనాథం, గ్రామస్తులు తెలిపారు.

'కష్టపడిన వారికి బీజేపీలో గుర్తింపు లేదు'



ప్రచారం నిర్వహిస్తున్న రమ్య

జి.సిగడాం: కష్టపడిన వారికి బీజేపీలో గుర్తింపు లేదని పార్టీ సీనియర్ నాయకులు సువ్వారి సన్యాసిరావు, రమ్య అన్నారు. ఆదివారం చెట్టుపొదిలాం, ఎస్‌పీఆర్‌పురం, పాలఖండ్యాంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్వంతత్ర అభ్యర్థి సువ్వారి రమ్య గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

ఘనంగా శ్రీరామ పట్టాభిషేకం



పట్టాభిషేకం దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా నగరంలోని నక్కవీధి శ్రీసీతారామ మందిరంలో ఆదివారం శ్రీరామ పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ యువజన విభాగం కార్యదర్శిగా సిరాజుద్దీన్



మహ్మద్ సిరాజుద్దీన్

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): వైఎస్సార్‌సీపీ యువజన విభాగం కార్యదర్శిగా మహ్మద్ సిరాజుద్దీన్‌ను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదివారం ఆదేశాలు జారీ అయ్యాయి. సిరాజుద్దీన్ నియామకం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

వైభవంగా ఆదిత్యుని రథోత్సవం



రథం వద్ద ఈజీ చంద్రశేఖర్ అరుణ దంపతులు, ప్రధానార్చకులు శంకరశర్మ



సత్కారం పొందిన వేద పండితులతో ఈవో, ప్రధానార్చకులు

అరసవల్లి: కల్యాణాదిత్యుడు, తన సప్తాశ్వ వాహనాన్ని వదిలి రథారూఢుడై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశాడు. చైత్ర శుద్ధ ఏకాదశి పర్వదినాన ఉషాపద్మినిఛాయా దేవేరులను వివాహ్ మాడిన ఆదిత్యుడు ఆనవాయితీలో భాగంగా రెండో రోజైన ఆదివారం సాయంత్రం ప్రత్యేకంగా ఎర్ర చందన కలపతో తయారుచేయించిన రథంపై మాడవీధుల్లో ఊరేగారు. రుత్వికుల వేదమంత్రాలు, మంగళధ్వనుల మధ్య ఊరేగిన స్వామిని స్వామిని భక్తులు దర్శించుకు ప్రసాదాలను నివేదించి హారతిచ్చారు. అనంతరం ఆలయంలోని ఊంజల మండపంలో వేంచింపజేశారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో నిత్యోపాసన, విశేష పూజ, మంగళహారతి తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా పండిత సత్కారం..

వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం అనివెట్టి మండపంలో సదస్యం, మహాదాశీర్వదాలు, వేద సదస్సు, పండిత సత్కారం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈవో ఎస్.చంద్రోశేఖర్, ప్రధాన అర్చకులు శంకరశర్మల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 25 మంది అర్చక, వేదపండితులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు పండితులు అప్పటికప్పుడు ఆదిత్యునిపై కలిగిన భావాలను పాటలుగా ఆలపించారు. కార్యక్రమంలో పండితులు భాస్కరభట్ల నరసయ్య శర్మ, ఇప్పిలి నగేష్ కాశ్యప శర్మ, ఫణీంద్రశర్మ, సుసరాపు చంద్రశేఖరశర్మ, వనమాలి వేంకటరమణ వజులు, పద్మనాభాచార్యులు, బంకుపల్లి రమేష్ శర్మ, రంప సాయికుమార్ శర్మ, నేతేటి రాజేశ్వర శర్మ, నేతేటి హరిప్రసాద్ శర్మ, చతుర్వేద పారాయణులు భాస్కరభట్ల శ్రీనివాసశర్మ, పార్థసారధి, వికాస్‌శర్మ, కన్నయ్య (శ్రీనివాస శర్మ) తదితరులతో పాటు రంప ఆదిత్య శర్మ,యామిని దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు మండవిల్లి రవి, డాక్టర్ కె.సోమేశ్వరరావు, లుకలాపు గోవిందరావు, ఎస్.కోటేశ్వర చౌదరి, సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

● వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



పెద్దపాడు గ్రామానికి చెందిన 30 టీడీపీ కుటుంబాల వారు ఆదివారం మంత్రి ధర్మాన ప్రసాదరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కలగ సుభద్రమ్మ, కలగ మురళి, బొట్ట అప్పలరాజు, కలగ భాస్కరరావు, శనగల అప్పారావు, బొట్ట ఎర్ర అప్పారావు, దండు శ్యామ్, దండు ప్రేమ్, బొట్ట రవి, త్రినాథ్ తదితరులు ఉన్నారు. వీరందరికీ మంత్రి ధర్మాన పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బాగు దశరథ, బొట్ట సింధు, మురళి తదితరులు పాల్గొన్నారు.

–శ్రీకాకుళం రూరల్

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు, నాయకులు వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. పూడివలసలో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వివరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసే లక్ష్యంతో నాయకులు కృషి చేయాలని కోరారు. మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసే లక్ష్యంతో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు ముందుకు వస్తారని, వారిని నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, మహిళా ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు బల్లాడ హేమమాలినీ రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకర్, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి, సీపాన ఎర్రన్నాయుడు, సర్పంచ్ జరుగుళ్ల కృష్ణారావు, పైడి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మాన నామినేషన్‌ను విజయవంతంచేయండి



విశాఖ-ఏ కాలనీ ప్రచారంలో మామిడి శ్రీకాంత్, ధర్మాన సుశ్రీ



12వ డివిజన్ ప్రచారంలో పొన్నాడ రుషి



28వ డివిజన్‌లో మండవల్లి రవి ప్రచారం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఈ నెల 24న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు కోరారు. ఈ మేరకు ఆదివారం నగరంలోని విశాఖ-ఏ కాలనీలో తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, మంత్రి ధర్మాన కోడలు ధర్మాన సుశ్రీ, 12వ డివిజన్‌లో ఇన్‌చార్జ్, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రుషి, ఇద్దుమాల శోభన్, సూరాపు త్రినాధరావు, శ్రీను, 28వ డివిజన్‌లో ఇన్‌చార్జి మండవల్లి రవి ఇంటింటా ప్రచారం చేపట్టారు.

ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



సిబ్బందితో రాష్ట్ర పరిశీలకుడు ధర్మాకుమార్

జి.సిగడాం: ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన ప్రవేశపరీక్ష ప్రశాంతంగా జరిగిందని రాష్ట్ర ఆదర్శ పాఠశాల పరిశీలకుడు కె.ధర్మాకుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 164 మోడల్ పాఠశాలల్లో ప్రవేశాలకు 36017 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, వీరికి 170 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించామని చెప్పారు. జి.సిగడాం మోడల్ స్కూల్లో జరిగిన పరీక్ష తీరును ఆయన పరిశీలించారు. జి.సిగడాంలో 287 మందికిగాను ఏడుగురు గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అన్నా శామ్యూల్ లెంక, డీఓ తారకేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ మాయమాటలను నమ్మవద్దు



శ్రీకాకుళం రూరల్: ప్రచారంలో పాల్గొన్న ధర్మాన సతీమణి గజలక్ష్మి



అరసవల్లిలోని కామేశ్వరినగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన కోడలు సుశ్రీ

శ్రీకాకుళం రూరల్: గత టీడీపీ హయాంలో మోసాలు, జన్మభూమి కమిటీల అరాచకాలు తప్ప పేదలకు సంక్షేమం అందలేదని మంత్రి ధర్మాన ప్రసాదరావు సతీమణి ధర్మాన గజలక్ష్మి అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాయని, వైఎస్సార్ సీపీ అభ్యర్థి ధర్మాన ప్రసాదరావును మరోసారి ఆదరించాలని కోరారు. ఈ మేరకు ఆదివారం రాగోలు పంచాయతీ రాయిపాడులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అదే విధంగా, అరసవల్లిలోని కామేశ్వరినగర్‌లో ధర్మాన కోడలు సుశ్రీ వైఎస్సార్ సీపీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వైఎస్సార్ సీపీ నాయకుల పరామర్శ

జి.సిగడాం: వైఎస్సార్ సీపీ మండల పార్టీ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు పేడాడ శ్రీరామమూర్తి ఇటీవల గుండె సంబంధిత చికిత్స చేసుకోవడంతో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, సర్పంచ్‌లు వడిశ మహేశ్వరరావు, బుడారి లక్ష్మణరావు, చిత్తిరి మోహన్ ఆదివారం ధవళపేటలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కార్యక్రమంలో పేడాడ సత్తెరాజు, బొడ్డేపల్లి ఉదయ్‌కుమార్, ఆనందరావు, పేడాడ స్వాతి కుమార్, కృష్ణంరాజు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చదవడం మాకిష్టం



కథ చెబుతున్న విద్యార్థిని

ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరం గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పుస్తక పఠనం, పద్యాలు చదవటం, కథలు చెప్పటం వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సెలవుల్లో గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ మలిపెద్ది చంద్రశేఖర్ తెలిపారు.

చిన్నారులకు ఆటలపోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

శ్రీకాకుళం కల్చరల్:

నగరంలోని పాత శ్రీకాకుళంలో చిల్డ్రన్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎల్.నందికేశ్వరరావు, బీఎంఎస్ పట్నాయక్, నటుకుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

జి.సిగడాం: సెక్టార్ అధికారులు కోడ్ అములుపై ప్రత్యేక నిఘా పెట్టాలని మండల రిటర్నింగ్ ఎన్నికల అధికారి ఆర్.ఉమామహేశ్వరరావు సూచించారు. ఆదివారం జి.సిగడాం, పెంట, నాగులవలస, ఎస్.పి.ఆర్.పురం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సెక్టార్ అధికారి డాక్టర్ అన్నాశామ్యూల్ లెంక, ఎస్ఐ మధుసూదనరావు, ఏఎస్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com